
ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
మంగళవారం 12-08-2025 పేజీలు : 8

వరంగల్, ఆగస్టు 11: ప్రాథమిక సహకార సంఘాలు(పీఏసీఎస్) పాలకవర్గాల పదవీ కాలం ఆగస్టు 14తో ముగియనుంది. ఇంకా మరో మూడు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. దీంతో పీఏసీఎస్, డీసీసీబీ పాలకవర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ పరభుత్వ హయాంలో నియమించిన పాలకవర్గాలే ఇంకా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ మార్పుతో చాలా మంది చైర్మన్లు, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఉమ్మడి జిల్లాలో 77 ప్రాథమిక సహకార సంఘాలు (పీఏసీఎస్)లు ఉన్నాయి. ఒక్కో ప్రాథమిక సహకార సంఘంలో 13 మంది డైరెక్టర్లు మొత్తం 1,001 మంది డైరెక్టర్లు కొనసాగుతున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్‌ల పాలకవర్గాల పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడిగించింది. ఈ గడువు సమయం కూడా ఆగస్టు 14వ తేదీతో ముగిసిపోనుంది.

మిగతా 8లో...



- 14తో ముగియనున్న పీఏసీఎస్‌ల పదవీ కాలం
- రెండోసారి రెన్యూవల్ కోసం చైర్మన్ల పైరవీలు
- స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయమే కీలకం
- పీఏసీఎస్, డీసీసీబీ పాలకవర్గాల్లో తీవ్ర ఉత్కంఠ

# మిగిలింది మూడు రోజులే

# రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీల ఏర్పాటు

- కష్టపడే రైతన్నే అదృష్ట వంతుడు- వ్యవసాయ సాగుకు ములుగు జిల్లా అనుకూలం - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఫామాయిల్ పంటతో కష్టం తక్కువ లాభం ఎక్కువ - వ్యవసాయాన్ని పండుగగా మారుస్తున్న ప్రజా ప్రభుత్వం- మంత్రి సీతక్క



ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):
ఫామ్ ఆయిల్ పంటను సాగు చేస్తున్న రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఫామాయిల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఆరుగాలం కష్టపడి పలు పంటలను సాగు చేస్తున్న రైతులే అదృష్టవంతులని రాష్ట్ర వ్యవసాయం,మార్కెటింగ్ , సహకారం,చేనేతలు, వస్త్రాల శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మిగతా 5లో...

## తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఆదివాసీ నాయకులు

- ఆదివాసీ రైతులకు వ్యవసాయ బోర్లు త్రీ పేస్ కరెంట్ ఇవ్వాలి
- జై కిసాన్ ఎత్తి పోతల ప్రాజెక్ట్ ను బాగు చేయాలని వినతి
- ఆదివాసీల సాగులో ఉన్న భూములకు అసైన్మెంట్ చేయాలి
- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను నియమించాలని వేడుకోలు
- ఏ.ఎన్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి,వాసం నాగరాజు

3



## మోడల్ స్కూల్ టీచర్ల జీతాలు ప్రతి నెల ఆలస్యమే



రఘునాథపల్లి, ఆగస్టు 11( ప్రజాజ్యోతి):రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్ టీచర్లకు ప్రతినెల జీతాలు ఆలస్యంగానే వస్తున్నాయి. పదో తారీకు ముందు జీతాలు రావడం ఇప్పటివరకు జరగలేదు. పండుగలు ఉన్నా, ప్రభుత్వం జీతాల విషయంలో ఆలస్యం చేస్తూనే ఉంది. జీతం మీదనే ఆధారపడి హెూం లోన్స్, పర్సనల్ లోన్స్ తీసుకుని ప్రతినెల ఈఎంఐ చెల్లించడంలో ఆలస్యం కావడం వల్ల అదనపు వడ్డీ, పెనాల్టీలు కడుతూనే ఉన్నారు. ఒకటో తారీకు జీతం తీసుకోవడం ఇప్పటివరకు జరగలేదు. 11 వ తేదీ వచ్చిన మోడల్ స్కూల్ టీచర్ల జీతాలు వేసే విషయంలో ప్రభుత్వం స్పందించడం లేదు. జీతం ఎప్పుడు వస్తుందో అని ఎదురు చూస్తూ మోడల్ టీచర్లు మానసికంగా ఎంతో ఆ వేదనకు గురవుతున్నారు. సమయానికి జీతం చేతికి అందకపోవడంతో, టీచర్లు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. తక్షణమే మోడల్ స్కూల్ టీచర్ల జీతాలని 010 పద్దు కిందకి మార్చి ప్రతినెల అందరూ రెగ్యులర్ ఉద్యోగస్తులతో సమానంగా ఒకటవ తారీఖు జీతం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా అధికార ప్రతినిధి కందగట్ల గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పోశెట్టి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరిపల్లి సతీష్



లింగాల గణపురం, ఆగస్టు, 11 (ప్రజాజ్యోతి): మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన బీజేపీ చీటూరు గ్రామ బూత్ అధ్యక్షులు చెట్టబోయిన సంపత్ గ తండ్రి చెట్టబోయిన పోశెట్టి అనారోగ్య కారణాలతో మరణించిన విషయం తెలుసుకొని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ తో కలిసి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరిపల్లి సతీష్ పోశెట్టి పార్థివ దేహానికి పులామాల వేసినివాళులర్పించారు.బీజేపీ సీనియర్ నాయకులు పసుల అశోక్,కళ్లే గణేష్,నర్సింగఉపేందర్,కొమ్మరాజుసందీప్,వీరగొ ఆంజనేయులు,పసుల మధు,రాజశేఖర్ తదితరులు

## 108 అంబులెన్స్‌లో ప్రసవం..తల్లి,బిడ్డ క్షేమం





బయ్యారం,ఆగస్టు 11. ప్రజా జ్యోతి:మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఎన్.నవిత (25) అనే గర్భిణి 108 అంబులెన్స్ లో ప్రసవించింది. సోమవారం ఉదయం నవిత కు పురిటనొప్పులు రాగా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న 108 బయ్యారం సిబ్బంది ఈఎంటీ చందా గర్భిణిని మహబూబాబాద్ ఏరియాఆసుపత్రికితరలిస్తుండగా పురిటినొప్పులు తీవ్రమయ్యాయి.వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి సూచనల మేరకు ప్రసవం జరిపించగా మగబిడ్డకు జన్మనిచ్చింది.తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండగా మెరుగైన వైద్య సేవల కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రి కి తరలించారు.అత్యవసర సమయంలో అప్రమత్తంగా వ్యవహరించిన 108 సిబ్బంది ఈఎంటీ చందా, పైలట్ నెహ్రు ను 108 జిల్లా మేనేజర్ బత్తిని మహేష్, ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్ అభినందించారు.

## పాఠశాల సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలి

**- మండల వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేపట్టాలి - ఆలుబాక కేంద్రంగా ఎస్.ఎఫ్.ఐ రాస్తోరోకో**




వెంకటాపురం ఆగస్టు 11 (ప్రజాజ్యోతి) : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్.ఎఫ్.ఐ) వెంకటాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆలుబాక కేంద్రంగా రాస్తరోకో చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి మాట్లాడుతూ..సురవీడు,ఎదిర,అబ్బాయిగూడెం ప్రాంతాల నుంచి ప్రతిరోజు వందలాది మంది విద్యార్థులు ఆలుబాక ప్రభుత్వ పాఠశాలకు చదువుకోవడానికి వస్తుంటారు.పాఠశాల సమయంలో బస్సు సౌకర్యంలేక రోజుకు 80 నుంచి 100 రూపాయల వరకు ఖర్చు వస్తుంది.పేద విద్యార్థులు డబ్బులు ఖర్చుపెట్టి పాఠశాల,కళాశాలకు రాలేకపోతున్నారు.దానిమూలంగాచదువుకోలేకపోతున్నారు.పాఠశాల,కళాశాల సమయంలో ప్రభుత్వం విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.మండల వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేయాలని గత పది రోజుల నుంచి పోరాటాలు చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు చూస్తున్నారని అన్నారు.విద్యా సంవత్సరం మొదలైనప్పటినుండి కలిపాక పాఠశాలలో ఇప్పటివరకు ఉపాధ్యాయులు లేరని అన్నారు.అధికారులకు ఎన్నోసార్లు తెలియజేసినా ఏమి పట్టనట్టు చూస్తున్నారని,ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారంచేయకపోతేపరిష్కారం అయ్యేవరకు పోరాటాలు,దీక్షలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సోడి అశోక్,జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి నర్సింగరావు,కొరస వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రతిష్ఠ ను దిగ జారుస్తున్న అధికారిపై చర్యలేవి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్.**



కాళేశ్వరం. ఆగస్టు 11.(ప్రజాజ్యోతి: పవిత్ర పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి ఆలయంలో పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై ఎందుకు చర్యలు తీసుకుంటలేరో దేవదాయ శాఖ అధికారులు తెలపాలని మహాదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు. శైవ క్షేత్రమైన కాళేశ్వరం లో ని స్వామివారిని దర్శించుకోవడానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారని అలాగే ఆలయంలో భక్తి శ్రద్ధలతో విధులు నిర్వహించాల్సిన అధికారులు సిబ్బంది తమ ఇష్టమైన రీతిలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని. ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారి ఆలయం పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఆలయంలో తాము ఆడిందే ఆట పాడిందే పాటగా ఆలయంలో ఏకాదిపత్యం చలాయిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి మెరుగుపరుస్తున్న క్రమంలో ఆలయంలో పనిచేసే అధికారులు సిబ్బంది పై ఆరోపణలు వస్తున్న కింది స్థాయి వర్కర్ల ను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆ అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక మర్మం ఏంటో అని ఆయన ప్రశ్నించారు.వెంటనే ఆశాఖ అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు.

## హర్ ఘర్ తిరంగాపై బిజెపి మండల స్థాయి సమావేశం




బయ్యారం,ఆగస్టు 11. ప్రజా జ్యోతి: మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో హర్ ఘర్ తిరంగాపై మండల స్థాయి కార్యశాల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.మండల బీజేపీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భూక్యా శ్రీనివాస్ హాజరై కార్యశాలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యకర్తలు ప్రజలతో కలిసి హర్ ఘర్ తిరంగ యాత్ర కార్యక్రమాలను నిర్వహిస్తూ దేశ సమైక్యత, సమగ్రతకోసం ప్రతిజ్ఞ చేయాలన్నారు.భారత ప్రధాని నరేంద్రమోడి దృఢమైన సంకల్పం,నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల దగ్గర్య సాహసాలు, దేశ ప్రజల ఉమ్మడిఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని అన్నారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు వన్నం రామారావు మాట్లాడుతూ మోడీ బలమైన నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ అఖండ విజయం తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.హర్ ఘర్ తిరంగా అభియాన్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని పేద, ధనిక, చిన్న, పెద్ద అనే తేడాలేకుండాప్రతీ ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలన్నారు.త్రివర్ణపతాకం మనల్ని ఐక్యంగా కలిపి ఉంచుతుందని పేర్కొన్నారు.మన భద్రతబలగాలను ప్రశంశిస్తూ బలిదానాలమైన సామగ్రి ఆయుధ ప్లకార్డులు ప్రదర్శించలన్నారు.తిరంగ ర్యాలీలు నిర్వహించలన్నారు.అలాగే స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించలన్నారు. ఈ కార్యక్రమంలో ఊకె రామ్మూర్తి,కురియాల చంద్రయ్య,దెరంగుల రాంబాబు, జెర్రిపోతుల శ్రీనివాస్,మోకాళ్ళ విశవేశ్వరరావు,మేడి ఉపేంద్ర,బీజ్జాకనకయ్య,గాంధీ,మందులవెంకటనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఆదివాసీ నాయకులు

**- ఆదివాసీ రైతులకు వ్యవసాయ బోర్లు త్రీ పేస్ కరెంట్ ఇవ్వాలి - జై కిసాన్ ఎత్తి పోతల ప్రాజెక్ట్ ను బాగు చేయాలని వినతి**
**- ఆదివాసీల సాగులో ఉన్న భూములకు అసైన్మెంట్ చేయాలి - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను నియమించాలని వేడుకోలు**
**- ఏ.ఎన్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి,వాసం నాగరాజు**




**వెంకటాపురం ఆగస్టు 11 (ప్రజాజ్యోతి) :** ఎన్నో ఏళ్ల సాగునీటి కష్టాలను తీర్చాలని ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో రైతులు తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని పలు సమస్యల పైన హైదరాబాద్ బూర్గుల రామకృష్ణారావు భవనంలోని తన కార్యాలయంలో సోమవారం కలిశారు.మొక్కజొన్న సాగు చేసి బహుళ జాతి కంపెనీల చేతిలో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు,నష్టపరిహారం ఇప్పించినందుకు కొర్స నర్సింహా మూర్తి,వాసం నాగరాజు రైతులతో పాటు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నర్సింహా మూర్తి,నాగరాజు మాట్లాడుతూ..విదేశీ విత్తనోత్పత్తి కంపెనీల చేతిలో మోస పోయిన రైతులకు ఐదు కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇప్పించినందుకు గ్రామాల్లో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కోదండ రెడ్డికి తెలిపారు.నిజమైన రైతు ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే నని కొనియాడారు.వ్యవసాయ మంత్రి తుమ్మల,జిల్లా మినిష్టర్ సీతక్క మాకు న్యాయం జరిగేలా చేశారని రైతులు అన్నారు.ఉమ్మడి ఖమ్మం,ములుగు జిల్లాల్లో దశాబ్దాలుగా ఆదివాసీ రైతులు భూములను సాగుచేస్తూ ఉన్న వారికీ గత ప్రభుత్వాలు పట్టాలు ఇవ్వలేదని కోదండ రెడ్డి ముందు వాపోయారు.పట్టాలు లేక పోవడంతో ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా,రైతు భీమా,వ్యవసాయ రుణాలు అందడం లేదన్నారు.బ్యాంక్ రుణాలు కూడా రాకపోవడం తో దళారుల దెగ్గర అధిక వడ్డీలకు తెచ్చుకొని అప్పుల పాలు అవుతున్నారని తెలిపారు.అసైన్మెంట్ చేసి పట్టాలు ఇవ్వాలని ఆయన్ని కోరారు.పాలెంవాగు కాలువకు విద్యుత్తు లైన్ ఏర్పాటు చేయాలనీ విద్యుత్తు,ఇరిగేషన్ శాఖా వారిని ఆదేశించించమి ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు కోదండ రెడ్డి ని కోరారు.దీనివల్లరాచపల్లి,నూగురు,ఒంటిమామిడి,చినగంగారం, జెల్లాకాలని,బర్లగూడెం,రామవరం,చిరుతపల్లి రైతులకు న్యాయం జరుగుతుంది అని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం,ములుగు జిల్లాలోని రైతులకు ఉపయోగబడే విధంగా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిజై కిసాన్ ఎత్తి పోతల పథకం ప్రారంభించారని,అది నేడు నిరపయోగంగా మారిందని అన్నారు.జై కిసాన్ ఎత్తి పోతల ప్రాజెక్ట్ ని బాగు చేయాలనీ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని కోరిన వెంటనే సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి సమస్య పరిష్కరించాలన్నారు.పోడు భూములకు బ్యాంక్ అధికారులు రుణాలు ఇవ్వడం లేదని కూడా తెల్పినారు.అన్ని సమస్యలను క్షుణ్ణంగా విన్న తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి సంబంధిత అధికారులతో చర వాణి ద్వారా మాట్లాడి ములుగు ఏజెన్సీ ఆదివాసీ రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ఏటూరునాగారం ప్రాజెక్ట్ అధికారిణి చిత్త మిశ్రా,ములుగు ఆర్.డి.ఓ వెంకటేష్ తో చరవాణి ద్వారా చర్చించగా తక్షణమే ఎస్సైన్మెంట్ సర్వే మొదలు పెట్టి పట్టాలు ఇస్తామని ఆర్.డి. ఓ వెంకటేష్ తెలిపారు.కొందండ రెడ్డినికలిసినవారిలోరాచపల్లి,చిరుతహాపల్లి,రామవరం,యోగితాన గర్ గ్రామాలకు చెందిన రైతులు శ్యామల గోపి,రాంబాబు,కుర్సం రాము,తదితర రైతులు ఉన్నారు.

## వెల్ఫేర్ బోర్డును ప్రవేట్ పరం చేయకుండా తక్షణమే నిలిపివేయాలి

**-రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య**



**రఘునాథపల్లి, ఆగస్టు 11 ( ప్రజాజ్యోతి):** టిబిఎన్ఆర్ కేస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం పిలుపుమేరకు వెల్ఫేర్ బోర్డును ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పడానికి టెండర్లు పిలిచినారు. రాష్ట్ర ప్రభుత్వం టెండర్లను రద్దు చేయకపోతే కార్మికులకు ఉన్న ఉపాధి కోల్పోతారని తక్షణమే ప్రభుత్వం కార్మికుల పట్ల దయతలిచి ప్రవేట్ చేయకుండా ఆపాలని కోరుకుంటున్నాం 18 నెలలు గడిచిన ఏ ఒక్క కార్మికుని కూడా మ్యారేజ్ డబ్బులు గానీ, డెలివరీ డబ్బులు గానీ యాక్సిడెంట్ డబ్బులు గానీ, సహజ మరణం పొందిన డబ్బులు గానీ ఏ ఒక్క రూపాయి ఎవరికి పడలేదు. లేబర్ ఆఫీస్ చుట్టూ తిరిగి వస్తున్నాము ఏమన్నా అంటే సైటు వస్తలేదు అని చెప్పి లేబర్ ఆఫీసర్ పంపిస్తున్నాడు ఇట్లా సంవత్సరాలు గడిచిపోతున్నాయి ప్రభుత్వం చేతిలో ఉంటేనే పైసలు పడుత లేవు అదే ప్రవేట్ చేస్తే ఇంకా కార్మికులకు మోసం జరుగుతుంది ఇటు ఒక పక్క రాష్ట్ర గవర్నమెంటు వెల్ఫేర్ బోర్డులు ప్రవేట్ చేస్తుంది ఒకపక్క కేంద్ర గవర్నమెంట్ ఉచిత రక్త పరీక్షలు పేరుమీద వెల్ఫేర్ బోర్డులో కెల్లి వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తుంది తక్షణమే పరీక్షలు ఆపకపోతే బిజెపి ప్రభుత్వం నిలదీస్తాం రోడ్డు పైకి వచ్చి మంత్రుల దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తాం ఈనాటి విలేకరుల సమావేశంలో టిబిఎన్ఆర్ కేస్ రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర గవర్నమెంట్ లో ఉచిత పరీక్షల ఆపాలి రాష్ట్ర గవర్నమెంట్ ప్రవేటు టెండర్లను రద్దు చేయకపోతే కార్మికుల సత్తా ఏంటో చూపిస్తాం అరికాలు కింద భూమి కదులుతుందంటే మన వెల్ఫేర్ బోర్డును ప్రైవేటు చేస్తున్నారు కాబట్టి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కార్మిక సోదరులందరూ బిల్డింగ్ నిర్మాణ కార్మికులు 14 రంగాల కార్మికులు ఏకం కావాలని ప్రైవేటు చేయకుండా ఉద్యమం చేయాలని కోరుకుంటున్నాం. జనగామ జిల్లా అధ్యక్షులు తోడి అంజయ్య,జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మెరల యాకయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి పసుల ఏలియా, జిల్లా ప్రచార కార్యదర్శి నిర్మల సత్యం, రఘునాథపల్లి మండలం ప్రధాన కార్యదర్శి కొయ్యడ యాదగిరి, ఉపాధ్యక్షులు కన్నారపు రాములు, మండల కార్యదర్శి సింగపురం బిక్షపతి, లక్ష్మీ తండ గ్రామ ప్రధాన కార్యదర్శి భానో తు మహేందర్, గౌరవ అధ్యక్షులు మోహన్,గ్రామ కోశాధికారి భానోత్ మహేందర్,

## కంచనపల్లి సొసైటీలో నూతన సభ్యత్వ నమోదు

**రఘునాథపల్లి, ఆగస్టు 11( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్రాక్స్) త్వరలో ఎఫ్ పి ఓ గా( ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ ) కేంద్ర ప్రభుత్వం నందు రూపాంతరం చెందుతుంది.దీనివల్ల రైతులకు చౌక ధరలో యూరియా, రైతులకు కావలసిన పంట రుణాలు, ఎల్టి లోన్లు తీసుకొనుటకు బ్యాంకు రైతులకు ఖాతాల్లో మెరుగైన సేవలు ఉంటాయి.కాబట్టి పాతవారు, మరియు కొత్తవారు నూతన సభ్యత్వ కొరకు నమోదు జరుగుతుందని తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్క రైతు సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. వివరాల కొరకు 8501893620 సంప్రదించాలని సభ్యత్వ నమోదుకు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, రెండు ఫోటోలు, 2000 రూపాయలు తీసుకురావాలని తెలిపారు.

## రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోండి

**- వ్యవసాయ అధికారి రాంజీ**



**బయ్యారం,,ఆగస్టు 10. ప్రజా జ్యోతిః**భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన వారు 5 జూన్ 2025 వరకు రెవెన్యూ పట్టా కానీ ఆర్ఓఎఫ్ఆర్ పట్టా వచ్చిన వాళ్ళు మాత్రమే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంజీ తెలిపారు. ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు.రైతు బీమా లో నామిని పేరు, ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి కూడ అవకాశం ఈ నెల 12 తేదీ వరకు మాత్రమే ఉందన్నారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్నవారికి మాత్రమే అర్హులు. ఈ తేది నుండి 14-08-1966 నుండి 14-08-2007 వరకు మధ్యలో జన్మించిన వారు మాత్రమే రైతు బీమా కీ అర్హులు అన్నారు..దీనికి కావలసిన ధృవ పత్రాలు,అప్లికేషన్ ఫారం, రైతు పట్టా పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డ్, ప్రతి రైతు మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించలన్నారు.

## నులిపురుగుల నివారణతో ఆరోగ్యం



**తొర్రూరు, ఆగస్ట్ 11 (ప్రజాజ్యోతి):** నులిపురుగుల నివారణతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు పేర్కొన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కమిషనర్ శ్యాంసుందర్, వైద్యాధికారి జ్వలితతో కలిసి డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడారు. ఏడాది పిల్లల నుంచి 19 ఏళ్ల వరకు ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజల్ మాత్రలను వేసుకోవాలని కోరారు.ఈ మాత్రలతో పిల్లల్లో నులి పురుగుల సమస్య, రక్తహీనత, బుద్ధి మాంద్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు.1 నుంచి 2 సంవత్సరాల్లోపుపిల్లలకు200మి.గ్రా,3నుంచి19సంవత్సరాలలోపుపిల్లలక ం400మి.గ్రాఆల్బెండజోల్మాత్రలుమధ్యాహ్నంభోజనంతరువాతవేయాలన ్నారు.ఈకార్యక్రమంలోహెచ్ఎంజెల్లలక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

**- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి - తమ్మిశెట్టి వెంకటపతి**



**బయ్యారం,,ఆగస్టు 11. ప్రజా జ్యోతి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి అన్నారు.సోమవారం వారు మాట్లాడుతు ప్రజా ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు గడపగడపకు వివరించాలని అన్నారు బిఆర్ఎస్ బిజెపిలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడంతోనే ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నా మన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

# మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలు,పరువు హత్యలను నివారించాలి

**-పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ**

**బయ్యారం,ఆగస్టు 11. ప్రజా జ్యోతి:** పిఓడబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారంనిర్వహించారు.ఈసమావేశంలోదేశవ్యాప్తంగా,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అనేక కార్యక్రమాల గురించి చర్చించి,భవిష్యత్ నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశ అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో రాష్ట్ర అధ్యక్షులు అనసూయ,ప్రధాన కార్యదర్శి అందె మంగ మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింస దౌర్జన్యాలు ,పరువు హత్యలు పెరిగిపోయాయని, కర్ణాటకలోని ధర్మస్థలలో వందలాది మహిళలను హత్యలు చేసిఖననం చేసిన విషయాలలో సత్యాలను వెలికి తీసి దోషులను శిక్షించాల్సిందిగా,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.అడపాదడపా జరిగే చిన్నా చితకా విషయాలపై గొంతు చించుకొనే సోకాల్డ్ హిందూ భక్తులు ధర్మస్థల దుర్మార్గంపై నోరు మెదపటం లేదన్నారు.దేశ చరిత్రలోనే మునుపెన్నడూ జరగనంతటి ఘోరం ధర్మస్థల ఘటన ద్వారా బయటపడినా ప్రభుత్వాలు తగిన విధంగా స్పందించటంలేదని అన్నారు. ధర్మస్థల అత్యాచారాలు,హత్యలపై సమగ్ర విచారణ జరిపి దోషులను బయటకు లాగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.మహిళల స్వయం నిర్ణయాధికార హక్కుపై వివిధ కార్యక్రమాలను ఏర్పాటు




చేయాలని,ఈ విషయంలో మహిళలకు,కుటుంబాలకు అవగాహనకల్పించాలనికోరారు.బిజెపిప్రభుత్వంహయాంలోవ్యవస్థీకృతమైన పితృస్వామిక భావజాలాన్ని వ్యతిరేకిస్తూ మహిళలను స్వేచ్ఛగా,స్వతంత్రంగా,ఆర్థిక స్వావలంబనతో జీవించే అవకాశాలను కల్పించాలని,భారత రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ హక్కుజీవించే హక్కులను పరిరక్షించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జాతీయ అధ్యక్షులు జి.ఝాన్సీ,పిఓడబ్ల్యురాష్ట్రనాయకులుఊకేపద్మ,తిరుపతమ్మ,ఆర్.సీత,అనురాధ,ఎండి కవిత,నర్సమ్మ,లక్ష్మమ్మ, జానకి తదితరులు పాల్గొన్నారు.

# మెడపల్లి( పి హెచ్ సీ) పరిదిలో నులిపురుగుల నివారణకు ప్రత్యేక దృష్టి.

**పి హెచ్ సి.డాక్టర్ జ్యోతి**

**నల్లబెల్లి,ఆగస్టు 11(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మెడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోంది. సోమవారం మెడపల్లి, రాంపూర్, నరక్కపేట, రుద్రగూడెం గ్రామాల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీలలో 2–19 ఏళ్ల వయస్సు గల పిల్లల సంఖ్య 2,253గా గుర్తించారు. వీరిలో ఇప్పటివరకు 1,385 మందికి అల్బెండాజోల్ మాత్రలు అందించారు.మిగిలిన 868 మంది గైర్హాజరు పిల్లలకు రాబోయే ఆగస్టు 18న జరగనున్న 'మాప్ అప్' దినోత్సవంలో మాత్రలు పంపిణీ చేయాలని వైద్య సిబ్బంది నిర్ణయించారు. పిల్లల్లో నులిపురుగుల సమస్యను తగ్గించడం ద్వారా రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు నివారించవచ్చని వైద్య అధికారులు వెల్లడించారు. గ్రామాల వారీగా సిబ్బంది పాఠశాలలు, అంగన్వాడీలను సందర్శిస్తూ, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.ఇది కేవలం మాత్రల పంపిణీ కార్యక్రమం కాకుండా, గ్రామీణ స్థాయిలో ఆరోగ్య అవగాహన పెంపొందించడంలోనూ కీలక భాగంగా మారిందని అధికారులు పేర్కొన్నారు సూపర్వైజర్ కనక లక్ష్మి,రాజు. హెచ్ ఏ రవి. ఏఎన్ఎంలు సరిత.రేణుక.ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ



**నెక్కొండ ఆగస్టు 11 ప్రజా జ్యోతి :** నెక్కొండ పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో తొలి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కోసం నెక్కొండ హైస్కూల్, కేసముద్రం రోడ్డులో ఈ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించార. ఈ భూమి పూజకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, స్థానిక నాయకులు హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్టాపనకు దాతగా ముందుకు వచ్చిన ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్, మాజీ రిటైర్డ్ ఏఈ చల్లాగోతం రెడ్డిని ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం, ఆయనతో పాటు పలువురు నాయకులు, రజక సంఘ పెద్దలు కలిసి శంకుస్థాపన చేశారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేయడమే ఈ విగ్రహ ఏర్పాటు లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు,సంఘ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించండి

**డాక్టర్ ఆశజ్యోతి**




**టేకుమట్ల ఆగస్టు 11 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగాప్రాథమికోన్నత పాఠశాల వెలిశాల విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆశజ్యోతి మాట్లాడుతూ ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాలవయసున్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలోకళాశాలలో అంగన్వాడి కేంద్రాల్లో ఉచితంగా ఆల్బెండజోల్ టాబ్లెట్ ఇవ్వడం జరిగింది.ఈ మాత్రలు వేయడం వల్ల పిల్లలకునులిపురుగులురాకుండానివారించవచ్చు పిల్లలు ఈ ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా మింగించవలసిన బాధ్యత వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల పైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత ప్రధానోపాధ్యాయులు ప్రసాద్,హెల్త్ సూపర్వైజర్ విజయ,హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఏఎన్ఎం సంగీత రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు మొగిలి,సమత, రామారావు,నరేష్,ముత్యం మరియు ఆశా కార్యకర్తలు కోమల, డీఈవోరమేష్,అంగన్వాడి టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**




**వరంగల్ సిటీ, ఆగస్టు11(ప్రజాజ్యోతి):** నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నగరంలోని ధర్మారం జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ నులిపురుగుల మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లక్ష 98 వేల మంది బాలబాలికలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్నట్లు చెప్పారు. ఒక సంవత్సరం నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ నులి పురుగుల వల్ల ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తహీనత తదితర అనారోగ్య రుగ్మతలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మాత్రలను తీసుకోవడం వల్ల రక్తహీనతను నిర్మూలించడంతో పాటు పోషకాహార ద్వారా వ్యాధినిరోధక శక్తిని మెరుగుపడుతుందని కలెక్టర్ కు తెలిపారు. ముఖ్యంగా ఈ నులిపురుగులు అపరిశుభ్రమైన ఆహారం, కలుషితమైన నీరు తీసుకోవడం వల్ల నులి పురుగులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కొని ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. ఒకవేళ నేడు పొరపాటున సదరు మాత్రలు తీసుకొని వారికి మరల ఆగస్టు 18వ తేదిన మాప్–అప్ కార్యక్రమం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మాత్రల వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవని తెలిపారు. జ్వరం ఉన్నపుడు ఈ మాత్రలను తీసుకోకూడదన్నారు. అనంతరం ధర్మారం అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి చిన్నారులకు స్వయంగా అల్బెన్డజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిడబ్ల్యూఓ రాజమణి, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్, కొమురయ్య,తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపిడిఓ శ్రీనివాస్, డాక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీల ఏర్పాటు

**- కష్టపడే రైతన్నే అదృష్ట వంతుడు- వ్యవసాయ సాగుకు ములుగు జిల్లా అనుకూలం - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**- ఫామాయిల్ పంటతో కష్టం తక్కువ లాభం ఎక్కువ - వ్యవసాయాన్ని పండుగగా మారుస్తున్న ప్రజా ప్రభుత్వం- మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ఫామ్ ఆయిల్ పంటను సాగు చేస్తున్న రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఫామాయిల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఆరుగాలం కష్టపడి పలు పంటలను సాగు చేస్తున్న రైతులే అదృష్టవంతులని రాష్ట్ర వ్యవసాయం,మార్కెటింగ్ , సహకారం,చేనేతలు, వస్త్రాల శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామ పంచాయతీ శివారులో 12 ఎకరాల స్థలంలో కేఎన్ బయోసైన్స్ కంపెనీ ఏర్పాటు చేస్తున్న ఫామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి,రాష్ట్ర ఉద్యాన,పట్టు పరిశ్రమశాఖ సంచాలకులు షేక్ యాస్మిన్ భాషా,జిల్లా కలెక్టర్ దివాకరతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఇంచర్ల గ్రామంలోని ఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ములుగు జిల్లా ఇప్పటికే పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని, సాగునీరు పుష్కలంగా ఉండడంతో వ్యవసాయానికి అనుకూలంగా మారిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ, కాకతీయ రాజులు తిరిగిన ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని, ములుగు జిల్లా అభివృద్ధి కావడానికి మంత్రి సీతక్క ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి సీతక్క అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏది అడిగినా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని తెలిపారు. రైతులు తమకు ఉన్న భూములలో కొంత భాగాన్ని ఫామాయిల్ మొక్కల పెంపకం కేటాయించాలని, మొక్క నాటిన అనంతరం మూడు సంవత్సరాల తరవాత రైతుల ఇండ్లలో సిరులు కురిపిస్తుందని అన్నారు. జిల్లాలో కనీసం పదివేల ఎకరాలలో ఫామాయిల్ మొక్కలు పెంచడానికి జిల్లా యంత్రాంగం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన క్రేే గుట్టల ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరువ చూపుతున్నదని వివరించారు. ఫామ్ ఆయిల్ గింజలను పండిస్తున్న రైతులకు ప్రస్తుతం టన్నుకు 18 వేల 52 రూపాయలు ఉండగా రైతులకు గిట్టుబాటు కలిగే విధంగా 25 వేలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు.నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీ పనులను రానున్న ఉగాది లోపు పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు.ములుగు జిల్లా వ్యవసాయ పంటల సాగుకు అనుకూలంగా భూములు ఉన్నాయని,రైతు పలు రకాల పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ పంట సాగుకు రైతన్నకు కష్టం తక్కువగా ఉండి ఎక్కువ లాభం చేకూరుతుందని, ప్రతి రైతు ఈ పంట సాగు కోసం ప్రయత్నించాలని సూచించారు. జిల్లాలోని రైతులు గతంలో వరి, పత్తి పంట సాగు చేయడానికే ఆసక్తి కనపరిచారని, ప్రస్తుతం ఫామాయిల్ పంట సాగు చేయడానికి ముందుకు రావడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ఈ పంట ద్వారా పచ్చదనంతో పరిసర ప్రాంతాలు ఉండడంతో పాటు ప్రతి సంవత్సరం లక్ష రూపాయల ఆదాయం పొందే అవకాశం రైతులకు దక్కుతుందని, 200 రూపాయలకు లభించే మొక్కను రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయలకే రైతులకు అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఎంత ఎక్కువ పంట సాగు చేస్తే, అంత త్వరగా ఆర్థికంగా స్థిరపడగలరు. ఒకసారి పంట పూర్తయ్యాక, కంపెనీలు ఆ పంటను నేరుగా రైతుల నుంచే కొనుగోలు చేస్తారని అన్నారు. ప్రస్తుతం వివిధ పంటలకు అధికంగా పురుగుల మందులు వాడుతున్న నేపథ్యంలో, రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు.జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశ కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళలు సైతం ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తున్నదని, ప్రభుత్వ హాస్టళ్లకు విజయ డైరీ ద్వారా పాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రానున్న కొద్ది రోజుల్లోనే జిల్లా కేంద్రంలో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయడానికి శాశ్వత భవనాలను నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఫామాయిల్ పంట సాగుతూ ఎలాంటి ఇబ్బందులు ఉండవని పంట సాగు కోసం రైతులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ,సంపత్ రావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,హార్టి కల్చర్ అధికారి సంజీవ రావు,కేఎన్ బయోసైన్స్కంపెనీ ఎండి.సుధారెడ్డి,జిల్లా,మండలఅధికారులు,ప్రజాప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల ఉప్పలయ్య కుటుంబానికి సహాయం అందించిన కంది కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నారావుపేట ఆగస్టు 11( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట గ్రామానికి చెందిన పిట్టల ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. ఆర్థికంగా ఎంతో వెనుకబడిన ఆయన కుటుంబాన్ని ఆదుకునే ఉద్దేశంతో తెరాస మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి సహాయహస్తం అందించారు. బాధిత కుటుంబానికి తాత్కాలిక ఉపశమనం కలిగించే విధంగా ఆయన 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, తెరాస మండల పార్టీ ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, లక్క విజయ్, పిట్టల వీరాస్వామి, తెప్ప రమేష్, సాంబయ, మరెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ మహిళలతో పాటు స్థానికులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ మద్దతు తెలిపారు.

## హెటల్ యజమానులకు స్టీల్ గ్లాసుల పంపిణీ




**భీమదేవరపల్లి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** బీసీ , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశానుసారం పొన్నం సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామపంచాయతీ పరిధిలోని హెటల్ కి స్టీల్ గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. హుస్నాబాద్ నియోజకవర్గం ప్లాస్టిక్ రహిత నియోజకవర్గం అవ్వాలని మంత్రి దృఢ సంకల్పంతో పొన్నం సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా టీ గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల సహాయంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ని గుర్తించిన పోలీసులు



**శాయంపేట ఆగస్టు 11 ప్రజా జ్యోతి :** శాయంపేట గ్రామానికి చెందిన ముడతంపెల్లి గోవర్ధన్ సోమవారం తన సెల్ ఫోన్ ని పత్తిపాక గ్రామ మార్కెట్ లో పోగొట్టుకోగా బాధితుడు వెంటనే పత్తిపాక గ్రామ పోలీస్ అధికారి అయిన హెడ్ కానిస్టేబుల్ రవిందర్ కి చెప్పటం తో కానిస్టేబుల్స్ ఖలీద్, సతీష్ సహాయం తో పత్తిపాక గ్రామం లో ఇటీవల పెట్టించిన సీసీ కెమెరాలలో పోగొట్టుకున్న సెల్ ఫోన్ ని గుర్తించి బాధితునికి అప్పగించారు. పోగొట్టుకున్న ఫోన్ ని తొందర్లో పోలీసులు స్పందించి అప్పగించడంతో బాధితుడు గ్రామ ప్రజలు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## విషజ్వరంతో చిన్నారి మృతి

**నెక్కొండ ఆగస్టు 11 ప్రజా జ్యోతి:** విషజ్వరంతో బాధపడుతూ ఐదేళ్ల చిన్నారి చనిపోయింది. ఈ ఘటన నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో జరిగింది. గ్రామంలో మురుగు కాలువలు సరిగా లేకపోవడం వల్ల దోమలు ఎక్కువగా పెరిగి, జ్వరాలు వస్తున్నాయని గ్రామస్తులు అంటున్నారు.గుండ్రపల్లికి చెందిన షేక్ కాశీం, మైబూబిల కూతురు మెహ్రిన్ (5) స్థానిక స్కూల్లో ఒకటో తరగతి చదువుతోంది. ఈ నెల 8న మెహ్రిన్కు జ్వరం వచ్చింది. మొదట నర్సంపేటలోని ఒక ఆసుపత్రికి, ఆ తర్వాత పరిస్థితి విషమించడంతో వరంగల్లోని అమృత ఆసుపత్రికి తీసుకెళ్లారు.అయితే జ్వరం మెదడుకు పాకడం వల్ల మెహ్రిన్ చనిపోయిందని డాక్టర్లు చెప్పారు. కూతురు చనిపోవడంతో ఆ తల్లిదండ్రులు చాలా బాధపడుతున్నారు.కాలనీలో మురుగు కాలువలు సరిగ లేకపోవడంతో దోమలు, ఈగలు ఎక్కువగా ఉన్నాయని, చాలా మందికి జ్వరాలు వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# ఇసుక అధికలోడుతో తరలిస్తున్న ట్రాక్టర్స్ యజమాన్యపై చర్య తీసుకోవాలి



**వేలేరు మట్ల ఆగస్టు 11 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని తహసిల్దార్ ఆఫీస్ లో సూపర్ డెంట్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందించినసిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ వారు మాట్లాడుతూ మండలంలోని చలి వాగు ప్రవహిక ప్రాంతాల్లో ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల కోసం పర్మిషన్ తో తరలిస్తున్నారు. తరలించే క్రమంలో టాక్టర్స్ యజమానియం ఇష్టానుసారంగా అధికలోడుతో అధికారులు నిర్ణయించిన ధరలకు అనుగుణంగా కాకుండా వాళ్ళ ఇష్టమైన ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.ఒక ట్రిప్ తో పర్మిషన్ ఉంటే చాలు రోజుకు ఎన్ని ట్రిప్పులు అయినా కొట్టుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనపడుతుంది నియోజకవర్గం పరిధిలోకాకుండా తమ ఇష్టానుసారంగా పరకాల,హనుమకొండ కు తరలిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో తరలిస్తున్న అక్రమ ఇసుక రవాణా అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందని అన్నారు. సీనియర్ నాయకులు సతీష్ పాల్గొన్నారు.

# హసన్ పర్తి లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, ఆగస్టు-11(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో భాగంగా, హసన్ పర్తి మండలంతో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1, 2, 55, 56, 65, 66 డివిజన్ల లబ్ధిదారులకు సోమవారం హసన్ పర్తి కేడీఆర్ ఫంక్షన్ హాల్లో కొత్త రేషన్ కార్డులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలుఅందించి, శాలువాలు కప్పి సత్కరించారు.ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు హామీలు దశల వారీగా సాధ్యమవుతున్నాయని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు పేదలకు వరమని అన్నారు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లాను అగ్రగామిగా తీసుకెళ్తామని, త్వరలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల వస్తాయని తెలిపారు.కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కోటగుళ్ల లోశ్రావణ సోమవారం సందర్భంగా భక్తుల కోలాహలం

**స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

**స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించిన మాజీ సర్పంచ్ దంపతులు**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 11:** శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. శ్రావణ సోమవారం సందర్భంగా మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మా దాడి సత్యలక్ష్మి, నారాయణరెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం మూడవ సోమవారం సందర్భంగా ఆలయంలో భక్తుల కోలాహలం కనిపించింది.

## యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎస్సార్



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 11 :** సోమవారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే గారికి తీర్థ ప్రసాదాలు అందించి, స్వామి ఆశీర్వచనములు తెలిపారు.

# నులి పురుగుల నిర్మూలన మందులు పంపిణీ



**చెన్నారావుపేట ఆగస్టు 11( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, పిల్లలకు గ్రామ వైద్య సిబ్బంది అల్బెండాజోల్ మందులు వేశారు.గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య అధికారిని ఏఎన్ఎం శ్వేత మాట్లాడుతూ: పిల్లలకు నులి పురుగుల నిర్మూలన మందులు వేయడం ద్వారా రక్తహీనత తగ్గి, పోషణ మెరుగుపడుతుందని, మెరుగైన మానసిక, శారీరక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. నులి పురుగుల నుండి మనల్ని మనం రక్షించుకోవాలంటే చేతి గోర్లను కత్తిరించుకోవాలని, పరిశుభ్రమైన నీటిని తాగాలని, తినే పదార్థాలపై మూత ఉండేలా చూడాలని, పండ్లు మరియు కూరగాయలు శుభ్రమైన నీటిలో కడగాలని, చేతులను భోజనం చేసే ముందు అలాగే మరుగుదొడ్డిని ఉపయోగించినప్పుడు శుభ్రంగా కడుక్కోవాలని, పాదరక్షలు ధరించుకోవాలని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడి ఉపాధ్యాయులు రమాదేవి, శిరీష, ఆశ వర్కర్లు రమాదేవి అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పిల్లలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్లో వసతులు మెరుగుపరచాలి

**హసన్పర్తి, ఆగస్టు-11(ప్రజాజ్యోతి):** హాస్టల్లలో విద్యార్థినులకు



మెరుగైన వసతులు కల్పించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకటరెడ్డి సూచించారు. సోమవారం హసన్పర్తి మండలం దేవన్నపేటలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థినుల సంఖ్య, హాస్టల్లోని వసతులు, మధ్యాహ్న భోజన మెనూ చార్ట్, కూరగాయలు, ఇతర నిత్యావసరాలను పరిశీలించారు. ప్రిన్సిపాల్ జ్యోత్స్న నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా మెనూను పాటిస్తూ భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. బాలికల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు ద్వారా గణపురం గణపసముద్రం చెరువులో నీటిని నింపాలి

**బిజెపి మండల అధ్యక్షులు**

**ఊర నవీన్ రావు**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 11:** గణపురం మండల కేంద్రం లో వున్నా



గణపసముద్రం చెరువును దేవాదుల ప్రాజెక్ట్ నుండి నీరు రామప్ప చెరువు నింపాలి.రామప్ప చెరువు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా గణపసముద్రం చెరువులోకి నీటిని వదిలి దాని ఆయకట్టు రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో గణపురం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఇట్టి కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు దుగ్గిశెట్టి పున్నం చందర్ ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి. బూత్ అధ్యక్షులు కాశెట్టి సాయి కన్వీనర్ .మండల కన్వీనర్ మండల రాజు పాల్గొనడం జరిగింది అలాగే మండల కేంద్రం లో జరిగే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో అందరు పెద్ద ఎత్తున పాల్గొని స్వాతంత్ర సమర్యోధులను గుర్తు చేస్తూ బావితరాలకు తెలియజేయాలని కోరారు.

# విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 11:**
11కేవీ గాంధీనగర్ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని ఏ ఈ వెంకటరమణ కోరారు.

# మేడపల్లిలో కంటమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శుభారంభం



**నల్లబెల్లి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):**
గ్రామాలలో భక్తుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక అవసరాలను తీర్చే కేంద్రాలుగా ఆలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేయాలని గౌడ సంఘం అధ్యక్షుడు చింత నూరి సూర్యనారాయణ అభిప్రాయపడ్డారు సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో కంటమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు వేద మంత్రోచ్చరణల మధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఏకాభిప్రాయంతో ఆలయ నిర్మాణానికి నిధులు సౌకర్యాలు సమకూర్చడానికి ప్రయత్నిస్తామని తెలిపారు ఆలయాలు గ్రామాల ఆధ్యాత్మిక కేంద్రమే కాక సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు.కార్యక్రమంలో మేడపల్లి రాంపూర్ మాజీ సర్పంచులు లావుడియా తిరుపతి, చింతపట్ల సురేష్ పాల్గొని, భవన నిర్మాణ ప్రారంభోత్సవంలో భాగమయ్యారు స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు, యువత ఉత్సాహంగా పాల్గొని ఆలయ నిర్మాణానికి ఆశీర్వాదాలు అందించారు.

# ఐకమత్యంతో ఉండాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 11:**
భారతీయులంతా ఐకమత్యంతో సోదర భావం కలిగి ఉండాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొలసాని తిరుపతిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో తిరం గా ర్యాలీ నిర్వహించారు. అనంతరం తిరుపతిరావు మాట్లాడుతూ భారతీయులంతా ఐక్యంగా ఉండాలని సోదర భావంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు కృషి చేయాలని తెలిపారు స్వాతంత్ర ఉద్యమంలో అనేకమంది ప్రాణ త్యాగాలతో స్వాతంత్రాన్ని సాధించుకున్నామని ఈ సందర్భంగా అన్నారు 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైదం శ్రీకాంత్ తీగల జగ్గయ్య సుదగాని శ్రీనివాస్ గుండా సురేష్ గజనాల రవీందర్ మండల మొగిలి చింతల రాజేందర్ మార్త అశోక్ కదం రాజు తీగల వంశీ మేలు సుధాకర్ రెడ్డి సహజ సదానందం బుర్ర అభిజ్ఞ వితేష్ గోల్కొండ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భవాని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో మాదాసు లక్ష్మణ్ కు సన్మానం



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 11 :**
గణపురం మండల కేంద్రానికి చెందిన కవి రచయిత మాదాసు లక్ష్మణ్ గౌడ్ నుభవాని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని కూకట్పల్లి పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన భవన్ లో ఘనంగా సన్మానించారు. శ్రీ వైరాగ్యం ప్రభాకర్ సారథ్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కవితా సంకలనాన్ని తీసుకురావడం జరిగింది ఈ సందర్భంగా అందులో వ్రాసిన కవులచే కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పుస్తకావిష్కరణ జరిగింది.కవులందరికి సన్మానించగా అందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం వాస్తవ్యులు లక్ష్మణ్ గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది ఈ కవి సమ్మేళనం పుస్తకావిష్కరణవైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించగా విశిష్ట కవి విశ్లేషకుడు నటుడు రచయిత సినీ గేయ రచయితఅయినా సాధనాల వెంకటస్వామి నాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులలో దాగివున్న అంతర్గత శక్తులను వెలికి తీయడానికే కృత్యావేళ

**మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్**



**రాయపర్తి ఆగస్టు 11 ప్రజా జ్యోతి:**
విద్యార్థులలో దాగివున్న అంతర్గత శక్తులను వెలికి తీయడానికి, సృజనాత్మకత బోధన నైపుణ్యాలను వెలికితీయడం కోసమే కృత్యమేళఉపయోగపడుతున్నదని రాయపర్తి మండల విద్యాశాఖ అధికారి వి శ్రీనివాస్ తెలిపారు.సోమవారం రాయపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి అధ్యక్షతన స్కూల్ కాంప్లెక్స్ ప్రాథమిక స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంప్లెక్స్ మేలా బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాయపర్తి మండల విద్యాశాఖ అధికారి మీ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ బోధన నైపుణ్యాలను వెలికి తీయడానికి కృత్యమేళాలు ఉపయోగపడతాయని అన్నారు.రాయపర్తి , సతీష్ పిఎస్ హెచ్ఎం హాజరైనారు. విద్యార్థులలో దాగి ఉన్న అంతర్గత శక్తు తదుపరి కృత్యా మేళలోని ఉత్తమ ఎగ్జిబిట్స్ లకు అవార్డులు పొందిన వారికి తెలుగు విభాగంలో ప్రధమ బహుమతి స్వాతి,ఎం పి పి ఎస్ రాయపర్తి కి ,ద్వితీయ బహుమతి దయా ఎంపీపీఎస్ రాజు నాయక్ తండా కి ,గణితం విభాగంలో ప్రథమ బహుమతి నవమణి హరిజనవాడ రాయపర్తి కి, ద్వితీయ బహుమతి రాజ్ కుమార్ ఎంపీపీ ఎస్ కొత్త తండా కి, ఇంగ్లీష్ విభాగంలో ప్రథమ బహుమతి సౌఖత్ ఆరా ఎంపీపీ ఎస్ఉర్దూ మీడియం రాయపర్తి కి, ద్వితీయ బహుమతి కరుణ ఎంపీపీ ఎస్ పానిస్ తండా కి, సైన్స్ విభాగంలో ప్రథమ బహుమతి పి పద్మావతి ఎంపీపీ ఎస్ కొత్త తండా కి, ద్వితీయ బహుమతి జి వెంకటేశ్వర్లు ఎంపీపీ ఎస్ మహబూబ్న గర్ కు అందజేశారు.

# మరిపెడ హైస్కూల్ లో నులిపురుగుల నివారణ దినోత్సవం




**మరిపెడ,ఆగస్టు11(ప్రజాజ్యోతి):**
ఆగస్టు 11న జాతీయ నులి పురుగుల (పేగు పురుగు) నిర్మూలనా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో మరిపెడ ఉన్నత పాఠశాలలో జరిగింది.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది చే పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలను వేయడం జరిగింది. మాత్ర నేరుగా మింగరాదని, చప్పరించాలని లేదా బాగా నమిలి మింగాలి అని చెప్పారు.11వ తేదీన అందుబాటులో లేని వారికి 18న కూడా పంపిణీ చేస్తామని అన్నారు. ఈ మేరకు పాఠశాలలో అల్బెండజోల్ ప్రాధాన్యాన్ని తెలిపే కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. కడుపులో నులిపురుగులతో పిల్లలు అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటారు.వాటిని దూరం చేసి చిన్నారులు ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పాటిస్తున్నారు.అపరిశుభ్ర వాతావరణం,మురుగు కాలువులు, నిలువ నీరు,జంతువుల మలం తదితర వాటి వల్ల నులిపురుగుల వ్యాప్తి జరుగుతుంది. నిల్వ ఉన్న, చెడిపోయిన ఆహారం,సరిగ్గా ఉడకని మాంసం వంటివి కూడా నులిపురుగుల వ్యాప్తికి కారణమవుతున్నాయి.తీపి,పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకున్నా, మలబద్ధకం ఉన్నా నులి పురుగులు తయారవుతాయి.పిల్లలు మట్టిలో ఆడుకున్నప్పుడు గోళ్లలో మట్టి ఉండిపోతుంది.చేతులను నోట్లో పెట్టుకోవడం,కడగకుండా భోజనం చేయడం వంటి కారణాలతోనూ నులిపురుగులు సోకుతాయని అన్నారు.కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.ఆహారం తీసుకునే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలి.పిల్లలకు దీనిపై అవగాహన కల్పించాలి.చేతి గోళ్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి.గోళ్లలో మట్టి లేకుండా చూసుకోవాలి.పాదరక్షలు ధరించాలి. అప్పుడే తయారు చేసిన వేడి ఆహారం తీసుకోవాలి.పిల్లలకు తీపి పదార్థాలు,చాక్లెట్లు,మలబద్ధ కానికి కారణమయ్యే మైదా పిండి వంటలు బాగా తగ్గించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ మరియు సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్,ఉపాధ్యాయ బృందం జనార్ధన చారి, దేవుల,శ్రీశైలం, ప్రకాష్,ప్రసాదరావు,రమేష్ రెడ్డి, లెనిన్, బాబురావు,సారయ్య, జహీదా,సురేష్,రాజకుమారి, అనిత,సుధ,మంజుశ్రీ,పద్మ,శంకర్, వైద్య సిబ్బంది నర్సు బాయ్, శ్రీదేవి, శోభ,అనసూర్య, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం



**మరిపెడ,ఆగస్టు11(ప్రజాజ్యోతి):**
జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవి ఆధ్వర్యంలో మరిపెడ మండలం లో ఉన్నా అన్ని అంగన్వాడీ,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు%డ% రెసిడెన్సీ పాఠశాల లో,ఇంటర్ మరియు డిగ్రీ కళాశాల లో ఆల్బండాజోలు టాబ్లెట్ వెయ్యడం జరిగింది.20862 మంది పిల్లల కు గాను 19214 మందికి పంపిణి చేయడం జరిగిందని గుగులోతు రవి తెలిపారు.ఆబ్సెంట్ అయినా పిల్లలకు మరల ఆగష్టు 18 వ తారీకు వెయ్యడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి,మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ అనిత దేవి, వైద్య సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేదబిడ్డల విద్యాభివృద్ధికి పాటుపడాలి



**తొర్రూరు, ఆగస్ట్ 11 ( ప్రజా జ్యోతి ):**
ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద బిడ్డల విద్యాభివృద్ధికి పాటుపడాలని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు.మండలంలోని గోపాలగిరి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం శ్రీ ప్రియ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ అనిల్ కుమార్ భూక్యా విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు రూ. 16 వేల విలువచేసే వాటర్ ట్యాంక్ సామాగ్రి,సీలింగ్ ఫ్యాన్ విరాళంగా అందించారు. సోమవారం గోపాలగిరి ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ బుచ్చయ్య, హెచ్ఎం ప్రేమలతకు డాక్టర్ అనిల్ కుమార్ సదరు సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల బాగు కోసం దాతలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పేద బిడ్డలను ఉన్నతులుగా మార్చేందుకు దాతలు చేస్తున్న ప్రయత్నం ప్రశంసనీయమన్నారు.దాతలు చేపడుతున్న విద్యా సేవా కార్యక్రమాలు ప్రభుత్వానికి ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద బిడ్డల అభివృద్ధికి ఆంగ్ల మాధ్యమంలో విద్య, ఉచితంగా పాఠ్య నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. విద్యారంగంపై ప్రభుత్వానికి ప్రత్యేక విజన్ ఉందన్నారు.విద్యార్థులకు డాక్టర్ సేవలందించేలా కృషిచేసిన రాకేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త యనమల రాకేష్, ఉపాధ్యాయులు నస్రీన్, ప్రసాద్, వసంత రాణి, సి అర్ పి భాస్కర్, స్థానికులు లక్ష్మీ ప్రసన్న కుమార్, యాకయ్య, హనుమంతు, ప్రమీల, మమత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం



**భీమదేవరపల్లి ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):**జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా ముల్కనూర్, వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు కళాశాలల విద్యార్థులకుఆల్బెండజోల్మాత్రలు అందజేశారు. ఏదైనా కారణం చేత మాత్రలు వేసుకొని పిల్లలకు ఈనెల18తారీకుమరో సారివేసుకునేఅవకాశంఉన్నది ద్యార్థులుఉపయోగించుకోవాలని డాక్టర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో డా.ప్రదీప్ రెడ్డి, డా. మౌనిక, సూపర్వైజర్లు రాజయ్య,రత్న భారతి , సిస్టర్లు అనిత కుమారి ,కళ, వనజ,స్వరూప,హెల్త్ అసిస్టెంట్ రాజు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిగిలింది మూడు రోజులే..

- 14తో ముగియనున్న పీఏసీఎస్‌ల పదవీ కాలం
- రెండోసారి రెన్యూవల్ కోసం చైర్మన్ల పైరవీలు
- స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయమే కీలకం
- పీఏసీఎస్, డీసీసీబీ పాలకవర్గాల్లో తీవ్ర ఉత్కంఠ

వరంగల్, ఆగస్టు 12: ప్రాథమిక సహకార సంఘాలు(పీఏసీఎస్) పాలకవర్గాల పదవీ కాలం ఆగస్టు 14తో ముగియనుంది. ఇంకా మరో మూడు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. దీంతో పీఏసీఎస్, డీసీసీబీ పాలకవర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ పరభుత్వ హయాంలో నియమించిన పాలకవర్గాలే ఇంకా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ మార్పుతో చాలా మంది చైర్మన్లు, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఉమ్మడి జిల్లాలో 77 ప్రాథమిక సహకార సంఘాలు (పీఏసీఎస్)లు ఉన్నాయి. ఒక్కో ప్రాథమిక సహకార సంఘంలో 13 మంది డైరెక్టర్లు మొత్తం 1,001 మంది డైరెక్టర్లు కొనసాగుతున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్‌ల పాలకవర్గాల పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడిగించింది. ఈ గడువు సమయం కూడా ఆగస్టు 14వ తేదీతో ముగిసిపోనుంది.

**- ప్రభుత్వ నిర్ణయమే కీలకం...**

పీఏసీఎస్‌ల పదవీ కాలం పొడిగింపు విషయంలో ప్రభుత్వ నిర్ణయమే కీలకంగా మారనుంది. ఆగస్టు 14 లోపు గడువు సమయం పొడిగింపుపై ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే ఆగస్టు 15 నుంచి పీఏసీఎస్‌లతో పాటు డీసీసీబీ పాలకవర్గాలు పూర్తిగా రద్దయ్యే అవకాశం ఉంది. మొదట 2020 ఫిబ్రవరి 15న పీఏసీఎస్‌లకు ఎన్నికలు జరిగాయి. దీంతో 2025 ఫిబ్రవరి 15తో ఐదేళ్ల పదవీకాలం ముగిసిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అధికారంలోకి రావడం ఆవెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం సాధ్యపడదని భావించి మరో ఆరు నెలల పాటు గడువు సమయాన్ని పొడిగించింది. దీంతో ఈ నెల 14తో ఈ గడువు సమయం కూడా ముగిసిపోనుంది. రెండోసారి పొడిగింపు లేకపోతే చైర్మన్లు, డైరెక్టర్ల తమ పదవులు కోల్పోనున్నారు.


**- పొడిగింపుపై పైరవీలు**

డీసీసీబీ, పీఏసీఎస్ చైర్మన్లుగా కొనసాగుతున్న చాలా మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో రెండోసారి రెన్యూవల్ కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. డీసీసీబీ చైర్మన్‌తో పాటు పీఏసీఎస్ చైర్మన్లు తమకున్న పరిచయాలు, పలుకుబడితో పదవులను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం సర్పంచ్‌లు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు ఎవరు లేకపోవడంతో పీఏసీఎస్ చైర్మన్లకు ప్రొటోకాల్ ఉండడంతో ఈ పదవులకు ప్రాధాన్యం ఏర్పడింది. మరోసారి గడువు సమయాన్ని పొడిగించాలని ప్రభుత్వంపై ఒత్తిళ్లు తెస్తున్నారు. ప్రభుత్వం కూడా పీఏసీఎస్‌ల పదవీ కాలాన్ని పొడిగించేందుకు అవకాశం ఉందన్న అభిప్రాయాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఎందుకంటే త్వరలోనే స్థానికసంస్థల ఎన్నికలు జరుగనున్నాయి. హైకోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబరు 30లోగా స్థానికసంస్థల ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. ఎన్నికలకు ముందు సొసైటీలను రద్దుచేస్తే స్థానిక ఎన్నికలపై కొంత ప్రభావం పడే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈక్రమంలో ప్రభుత్వం గడువు పొడిగించేందుకు అవకాశం ఎక్కువగా ఉందంటున్నా రు. ఏది ఏమైనప్పటికీ ఈనెల 14తో గడువు ముగుస్తుండడంతో ప్రభుత్వ నిర్ణయమే కీలకంగా మారనుంది.

# కన్నరావుపేటలో వెలుగు చూసిన కాకతీయుల నాటి

**- శిలాశాసనం, అరుదైన విగ్రహాలు - సంరక్షించాలని గ్రామస్తులు విజ్ఞప్తి**





**నల్లబెల్లి,ఆగస్టు 11(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామంలో వందల ఏళ్ల నాటి కాకతీయుల చరిత్రకు నిదర్శనంగా నిలిచే శిలాశాసనం, శివుని పానవట్టం, ఏడుగురు అమ్మవారు కలిసి ఉన్న అపురూప విగ్రహం, నాగదేవత విగ్రహం, అలాగే వినాయకుని పాత శివమంటపాలు వెలుగులోకి వచ్చాయి. చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఈ కళాఖండాలు శివభక్త ఆంజనేయ స్వామి ఆలయంలో గుర్తింపుకు నోచుకోకపోవడం పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తులు స్వచ్ఛందంగా అతి పెద్ద హనుమాన్ విగ్రహానికి చిన్న ఆలయాన్ని నిర్మించి, పురాతన శిలాశాసనం, విగ్రహాలను భద్రపరిచారు. అయితే గతంలో ఈ మంటపాల్లో దుండగులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ఆనవాళ్లు కనిపించడం విశేషం. కాకతీయుల నాటి ఎన్నో విలువైన కళాఖండాలు కాలగర్భంలో కలిసిపోకుండా, పురావస్తు శాఖ తక్షణమే విచారణ చేసి రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. కన్నరావుపేట గ్రామంలో శతాబ్దాల నాటి కాకతీయుల కళా సంపద కాలగర్భంలో కలిసిపోతోందని గ్రామస్తులు ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు. శివుని మంటపం, గణపతి మంటపం, పానవట్టం, నాగదేవత విగ్రహాలు, ఏడుగురు అమ్మవార్ల అపురూప విగ్రహాలు చిన్న ఆలయంలో భద్రపరిచబడ్డాయి. ఇవి భవిష్యత్ తరాలకు సాక్ష్యాలుగా నిలిచేలా ప్రభుత్వం తక్షణమే సంరక్షణ చర్యలు చేపట్టాలని బిజెపి జిల్లా నాయకుడు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. చారిత్రక ఆలయాల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అయిన కోరారు.